# మిడ్‌నైట్ ఛాలెంజ్

## ఎం. ఆర్. రాజీ

**టీపాయ్ మీద వున్న మల్లె చెండు క్షిపణిలా దూసుకొచ్చి తన మొహాన్ని తాకీ తాకడంతోనే ఉలిక్కిపడి చూశాడు విభాకర్. "ఏయ్ అలకా...ఏంటీ అలక..శోభనం గదిలో సిగ్గుల మొలకై, పంచదార చిలకై, నా కులుకై...." ప్రాసలతో రొమాంటిక్ టచ్ ఇవ్వబోయాడు.**

"మీ కంట్లో నలకై, మీ పక్కలో బల్లెమై, మన చెలిమిక చెల్లై..." అలక కోపంగా రిటార్టిచ్చే సరికి జీవుడు కంగు తిన్నాడు. వెంటనే డౌటొచ్చింది. 'ఇది శోభనం గదేనా? తన అలక శోభనం పెళ్ళి కూతురేనా? ఈ రోజు అసలు తన శోభనం కన్‌ఫర్మ్‌డేనా?' ఇత్యాది సందేహాలు అతణ్ణి ఆవహించాయి.

తను శోభనం గది తలుపులు తెరిచి, ఆపై మూసి, గడియ వేసి, మంచంలో సిగ్గుల మొలకై కూచున్న తన భార్యను సమీపించి, భుజం మీద చెయ్యేస్తాడు. అలక సిగ్గుతో తన గుండెల్లో తల దాచుకుంటుంది. అప్పుడు తనూరుకుంటాడా? రెచ్చిపోడూ?....

ఆలోచనల్లో నుంచి ఉలిక్కిపడ్డాడు. మరో పూల చెండు మిస్సైల్ కన్నా వేగంగా దూసుకొచ్చి అతని మీద పడింది.

'ఏయ్! అలకా...ఏంటా అల్లరి? బయట ఎవరైనా ఈ అల్లరి వింటే నేను నిన్ను 'రేప్' చేస్తున్నాననుకుంటారు!" అనునయంగా అని అలక భుజం మీద చేయి వేశాడు విభాకర్.

"హు! నాకంత అదృష్టం కూడానా?" అంది.

"ఏంటి? రేప్ చేయించుకోవడమా?"

"కాదు" అంది కోపం కాస్త తగ్గించుకుని.

"హమ్మయ్య! బ్రతికిపోయా!" అంటూ భార్యను దగ్గరకు లాక్కుని—

"చూడు అలకా డాయర్! నేను లాగూలేసు

## టచింగ్

కునేటప్పటి నుంచీ, నువ్వా లాగూలు కూడా వేసుకోనప్పటి నుంచీ ప్రేమించుకున్నాం. ఇప్పుడు పెళ్ళి చేసుకున్నాం. హాయిగా ఫస్ట్‌నైట్ రొమాంటిక్ వార్ చేస్కోక ఈ సీరియస్ వారేమిటి?" అడిగాడు విభాకర్.

"చిన్నప్పట్నుంచీ నువ్వంటే నాకిష్టమని తెలుసుగా!" అంది అలక.

"తెలుసు".

"నువ్వంటేనే కాదు. నీ ఉంగరాల జుత్తన్నా కూడా బోల్డు ఇష్టం. చిన్నప్పటి నుంచీ నీ జుత్తు చూసి మురిసిపోయేదాన్ని. మా వూళ్ళో అందరికీ మా బావకున్న ఉంగరాల జుత్తు మీకెవరికైనా వుందా? అని దబాయించేదాన్ని. మా ఫ్రెండ్స్ పెళ్ళిళ్ళకు తప్పకుండా వెళ్ళేదాన్ని. ఏ పెళ్ళికొడుక్కీ నీ అంత అందమైన జుత్తు వుండేది కాదు. ఎంత మురిసి పోయేదాన్నో తెలుసా? నిజం చెప్పాలంటే నేను నిన్ను ఎంత ప్రేమిస్తున్నానో, నీ ఉంగరాల జుత్తునీ అంతే ప్రేమించా! కాదు కాదు! అంతకంటే ఎక్కువగా ప్రేమించా" అంది వెక్కిళ్ళు పెడుతూ.

"అద్సరే! అలకా! ఇప్పుడేమయిందని?"

"ఏమైందా? చూడు. నీ మొహం బట్ట తలొచ్చి ఎలా వుందో? వెండి పళ్ళెంలా మెరిసి పోతోంది. హాయిగా అప్పుడప్పుడు నీ జుత్తులోకి వేళ్ళు జొనిపి, ఆడుకోవాలని ఎంత సరదా పడ్డాను?" ఈసారి వెక్కిళ్ళు మరింత ఎక్కువయ్యాయి.

"ఓస్ ఇంతేనా? నెత్తి మీద జుత్తు లేకేపోతే ఏమైంది అలకా? అయినా నీకు పొడవాటి జడే వుందిగా! అదే నాదనుకో!" అన్నాడు ఏమనాలో తోచక.

అయినా అలక 'అలక' ఏ మాత్రం మాన లేదు.

"పోనీ జుత్తు రాలిపోయిన నన్ను వదిలేసి, వుంగరాల జుత్తు వున్నవాడిని చేసుకోలేక పోయావా?" అన్నాడు.

వెంటనే కోపంగా తలెత్తి పక్కనే వున్న వెండి చెంబు అందుకుని తిరగేసి—

"ఒక్కటిస్తే నీ బట్టతల కాస్తా రెండు వక్కలవుతుంది" అంది సీరియస్‌గా.

"నీతో ఎలా చచ్చేది? అసలే ఫస్ట్‌నైట్ టెన్షన్‌తో నేనుంటే నీ గొడవొకటి".

"మరి! నీకు బట్టతల వచ్చిందన్న బాధతో అన్నాను గానీ, చిన్నప్పటి నుంచీ నిన్ను ప్రేమించిన నన్ను మరో గన్నాయ్ గాడిని చేసుకోమంటావా?" ఏడుపు మొహంతో అంది.

"తప్పయిపోయింది మహాతల్లీ! ఈ రాత్రికి కనికరించి కాసింత రొమాన్స్ అప్పిస్తే...నీ రొమాన్స్ నీకు రేపేపాటికి తిరిగిచ్చేస్తా" అన్నాడు విభాకర్.

అలకకు భర్త ఆత్రం అర్థమై కదిలింది.

ఆ తర్వాత అతడ్ని వూపిరి కూడా తీసుకో నివ్వలేదు.

* * *

అలక, విభాకర్ చిన్నప్పట్నుంచి కలసి మెలసి

తిరిగారు. పెద్దలు కూడా వాళ్ళను చిన్నప్పుడే భార్యాభర్తలుగా నిర్ణయించారు. అలకకు విభాకర్ అన్నా, అతనికి వున్న వుంగరాల జుత్తన్నా ఇష్టం. కానీ సిటీకి వచ్చాక ఆ నీళ్ళు పడకనో ఏమో చాలా జుట్టు రాలిపోయి ముప్ఫయేళ్ళకే బట్టతల వచ్చేసింది.


అలక బాధ అది.

* * *

"ఏయ్ అలకా! కోపం పోయిందా? పోయిందే! ఇట్స్ గాన్.. గా యబ్..." అన్నాడు తన తలను అలక గుండెలపై ఆన్చి.

"చాల్లే! నీకు తెలుసుగా నాక్కాస్త తొందర పాటు ఎక్కువ. ఏదో ఉక్రోషం కొద్దీ విసిరా! అప్పటికీ నీకు దెబ్బ తగులుతుంతదని వూల చెండే విసిరా.. దెబ్బ తగిలిందా?" ప్రేమగా అడిగింది అలక.

"మై స్వీట్ హార్ట్" అంటూ ఎర్రగా మెరిసిపోయే ఆమె పెదవుల మీద తన పెదాలతో. ఓ ముద్ర వేసి—





## ప్రీతిజింటా పాట్లు

ప్రీతిజింటాని చూసినప్పటి నుంచీ ఆమెతో సినిమా తీయాలని మంచి కథ తయారు చేసి కొని ఆమెని బుక్ చేసుకున్నాడు వినోద్‌చోప్రా. అయితే హీరోగా షారూక్‌ఖాన్‌ని కాని, అక్షయ్ ఖన్నాని గానీ పెట్టుకుందామనుకుంటున్నాడట. కాశ్మీర్‌లో తీయబోయే ఈ 'కాశ్మీర్' సినిమా కోసం సహజంగా అక్కడ ఎదురుకాబోయే మిలిటెంట్ల సమస్యలతో పాటు వినోద్‌చోప్రాని కాచుకోవడం కూడా ప్రీతిజింటాకి కష్టమే నంటున్నారు.

"ఈ క్షణం నుంచి రొమాంటిక్ కర్ఫ్యూ విధిస్తున్నా" అన్నాడు.

"అంటే?"

"మాటలు బయటకు రాకూడదు. కనిపిస్తే కాల్చివేత ఎలాగో, వినిపిస్తే ముద్దుల మోత.. ఒక్క మాట బయటకు వస్తే ఒక్క ముద్దు" అంటూ ఆమె నుదుటి మీద ముద్దు పెట్టుకున్నాడు.

ఫ్లోరొసెంట్ బల్బు మొహం చాటేసింది. నీలి రంగు బల్బు ఉత్సాహంగా గదంతా పరుచుకుని వుండిపోయింది. మల్లెలకు ఆత్రం పెరిగింది వారి మధ్య నలిగిపోవాలని.

"ఏయ్ అలకా! ఆపాద మస్తకం అంటే ఏమిటో తెలుసా?" అన్నాడు విభాకర్.

తెలియదన్నట్టు తల వూపింది.

అతను మాటల్తో కాక చేతల్తో బోధపరచాలనుకున్నాడు దాని అర్థాన్ని.

విభాకర్ ఆమె పాదాల దగ్గరికి వచ్చాడు. లేత తమలపాకుల్లాంటి పాదాలు చూసి, ఆ పాదం మీద ముద్దు పెట్టుకున్నాడు.

అతని పెదాలు పాదాల మీద కదులుతూంటే నిలువెల్లా పులకింత. కాలికున్న మువ్వల పట్టీల చిరుశబ్దం వారి పనికి బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌లా వుంది.

అలా ముద్దులు పెడుతూ పెడుతూ...

తనకిష్టమైన ప్రదేశానికొచ్చాడు.

తీగ లాంటి నడుముకు అందమైన ఆకృతి నివ్వడానికి బ్రహ్మ అలా మెలేశాడా అన్నట్టున్న మడత. ఆ మడత మీద ముద్దొచ్చే బ్యూటీ స్పాట్...

ఆ వుట్టుమచ్చపై రెండు పెదాలనూ ఆన్చి గాఢమైన ముద్ర వేశాడు.

ఇద్దరి మధ్య మౌన యుద్ధం ప్రారంభమైంది. స్వపక్ష, విపక్షాలైన భార్యాభర్తల మధ్య రొమాంటిక్ వార్.

చుంబన క్షతాలే ఆయుధాలు.

మల్లెలే శరాలు, శరీరాల రాపిళ్ళే శంఖారావాలు.

ఒకరినొకరు జయించే ప్రయత్నంలో...

ఒకరినొకరు సంతృప్తి పరుచుకునే క్షణంలో...

ఒకరిలో ఒకరు ఐక్యమయ్యే శుభ సమాగమ సమయంలో...చలిక్కూడ చెమట్లు పట్టేయి. లయబద్ధమైన శృంగార విన్యాసాల మధ్య...

ఆ ఇద్దరూ దేవతా వస్త్రాలతో...

తమదైన ప్రపంచంలో కొనసాగించిన యుద్ధానికి ఆ పడగ్గదే శృంగార క్షేత్రమైంది.

ఇద్దరూ గెలిచారు.

ఒకరినొకరు గెలిపించుకుని మరీ గెలిచారు.

* * *

క్షణాలు కరుగుతున్నాయి.

నిమిషాలు తరుగుతున్నాయి.

రోజులు గడుస్తున్నాయి.

అందమైన వెన్నెల రాత్రుళ్ళు, అద్భుతమైన సమాగాలు..అనంతమైన అనుభూతుల క్షతాలూ...ముద్దులూ... ముచ్చట్లూ...

అలకకు కాలం తెలియడం లేదు.

సాయంత్రమైందంటే భర్త వస్తాడు పూలూ, స్వీట్స్‌తో. వాళ్ళ అంతరంగిక ప్రపంచంలో ప్రతి రాత్రీ శుభరాత్రే.

అలకకు ఏ లోటూ లేదు. ఏ అసంతృప్తీ లేదు. ఒకే ఒక చిన్న బాధ తప్ప. విభాకర్ తన గుండెల మీద తలపెట్టినపుడు, అతని జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి ఆడుకోవాలన్న చిన్ని సిల్లీ కోరిక తాలూకు బాధ తప్ప.

తనని అలక అలా బట్టతలతో చూళ్ళేకపోతుందని అర్థమైంది విభాకర్‌కి.

చేయాలి..తన అలక కోసం ఏదైనా ఒకటి చేయాలి.


* * *


కిచెన్‌లో వంట బిజీలో వుంది అలక.

విభాకర్‌కి ఇష్టమైన జీడిపప్పు ఉప్మా అతనొచ్చేలోగానే చేయాలని ఆమె ఆరాటం.

సరిగ్గా అప్పుడే వెనక నుంచి ఓ రెండు చేతులు వచ్చి అలక నడుమును చుట్టేశాయి.

వెంటనే కెవ్వున కేక వేసి, వెనక్కి తిరిగి ఆ శాల్తీని చూసి భయంతో మరోసారి పెద్దగా కేక వేసింది.






"ఏయ్ అలకా!"

"వదులు..ఎంత ధైర్యం? అరిచానంటే మావా రొచ్చి నీ పని పడతారు" అంటూ గింజుకుం టోంది.

"ఏయ్ అలకా! నేను.." అంటూ ఇంకా అల కను దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేస్తున్నాడు.

అలకకు అయోమయంగా వుంది. గొంతు తన భర్తదే. ఆకారమూ తన భర్తదే. కానీ నెత్తి మీద నల్లగా నిగనిగలాడుతున్న వుంగరాల జుట్టు...!

ఆమె అనుమానం అర్థమై పకపకా నవ్వి చెప్పాడు విభాకర్.

'ఓహ్ ఇదా! నీకిలా ఇష్టమన్నావుగా! అందుకే మా ఫ్రెండొకడు ఢిల్లీ వెళ్తూంటే తెప్పించా. ఇది బావుంటే ఇలానే హెయిర్ వీవింగ్ చేయించుకుంటా. హేపీనా ఇప్పుడు?"

"ఎంత ముద్దొస్తున్నావో!" అంటూ అతని జుట్టును కదిలించబోయింది.

"ఏయ్ ఆగాగు. గట్టిగా పీకితే వెంట్రుకలు కావు, విగ్గే వూడొస్తుంది" అన్నాడు విభాకర్.

కాస్త డిసప్పాయింట్ అయినా, తన ముచ్చట తీరిందని మురిసిపోయింది అలక.

* * *

తలంటే టైంలో కాస్త సందేహించింది. కాస్త జాగ్రత్త! అని చెప్పాడు విభాకర్. కాన్ సంట్రేషన్ అంతా అతని విగ్గుమీదే వుంది. ఎందుకో..ఎప్పటిలా హుషారుగా అనిపించలేదు అలకకు.

తను తలంటుతూంటే తనని దగ్గరకు లాక్కొని అల్లరి చేసే విభాకర్, నీళ్ళు కొన్ని తీసి తన మీద చల్లే విభాకర్, దగ్గరకు లాక్కుని తనని కూడా షవర్ కిందికి లాగేవాడు...కానీ ఇప్పుడలా చేస్తూంటే... ఆ విగ్గులో అతను కొత్త మనిషిలా అనిపిస్తున్నాడు.

అతను తనను దగ్గరకు హత్తుకుంటుంటే, తల నున్నగా తగిలినా ఏదో 'ఎఫెక్షనేటివ్' ఫీలింగ్ కలిగేది. తన వాడనే ఫీలింగది. కానీ ఇప్పుడు...ఎవరో పరాయి వ్యక్తిని దగ్గరకు తీసుకుంటున్నట్టు..

ఎందుకలా?

ఆ విగ్గు కృత్రిమంగా..కృతకంగా వుందా?

తన నుంచి ఆ విగ్గు తన భర్తని వేరు చేస్తోందా?

ఎందుకో రాత్రిళ్ళు అతనితో గడిపినా ఎంజాయ్ చేయలేక పోతోంది. భరించరాని దిగులు అలకలో.

* * *

"ఏయ్..అలకా...చూడు! ఈ వుట్టుమచ్చ నీ నడుం మీద ఎలా మెరిసి పోతోందో?" ఆమె పొట్ట మీద నిమురుతూ నడుం మడతను 'టచ్' చేస్తూ అన్నాడు.

విభాకర్ తలను తన గుండెల మీదకు చేర్చుకుంది. అలక కళ్ళల్లో నీళ్ళు.

"ఏయ్ పిచ్చీ! ఏమిటా కన్నీళ్ళు" విభాకర్ చలించిపోయేడు భార్య కళ్ళల్లో నీళ్ళు చూసి.

రెండు చేతులూ తల మీదికి పోనిచ్చి బలంగా విగ్గును లాగి మూలకు గిరాటేసింది.

"అలకా!"

"సారీ విభా! నాకు నువ్వే కావాలి. నీ మనసే కావాలి. ఛ! నేనెంత ఫూలిష్గా మాట్లాడాను? నువ్వెలా వున్నా నాకు నచ్చుతావు..."

"ఏయ్ ముద్దూ! అదేంటి? నేనింకా హేర్ వీవింగ్ చేయించుకోవాలనుకుంటుంటే..."

'ఏం అక్కర్లేదు. సహజంగా నీకుండే ఈ బట్టతలే నాకు ముద్దు" అంటూ బట్టతల మీద ముద్దు పెట్టుకుంది.

"ఏంటీ విషయం?

"మీరా విగ్గుతో నన్ను దగ్గరకు తీసుకుం టుంటే నేనేదో వేరే వ్యక్తితో గడుపుతున్నట్టుంది. నా భర్త, నా విభాకర్లా అనిపించటం లేదు. విగ్గుతో వున్న నీ 'టచింగ్'ని భరించ లేకపో తున్నాను. నాకు నా పాత విభాకరే కావాలి. విగ్గులూ, హెయిర్ వీవింగులూ ఏమీ అక్క ర్లేదు. నీ బట్టతల మొగుడే నాక్కావాలి" అంది అతణ్ణి తిరిగి మాట్లాడనీయకుండా ముద్దుల్తో ముంచెత్తుతూ.

మళ్ళీ అక్కడ రొమాంటిక్ వార్ మొదలైంది.

## ఇంగ్లీషులో మనోజ్ బాజ్పాయ్

ఇటీవల విడుదలైన 'ప్రేమకథ' సినిమాద్వారా తెలుగు ప్రేక్షకులకు కూడా తెలిసిన మనోజ్ బాజ్పాయికి రామ్గోపాల్వర్మ అండదండలు పుష్కలంగా పున్నంతకాలం అవకాశాలు అవే వస్తాయంటున్నాడు. ఈ మధ్యే కెనడావారి సహాయ సహకారాలతో హిందీ, ఇంగ్లీషుల్లో తీయబోతున్న ఓ సినిమా కోసం మనోజ్ని అడిగారట. ఇది గనక ఓకే అయితే హాలీవుడ్లో ప్రవేశానికి లైన్ క్లియరయినట్లే నంటున్నాడు.

